ఒంటిమిట్ట శ్రీ రాములవారి కల్యాణానికి

# తలంబ్రాల తయారీ ప్రారంభం



4లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
సోమవారం 07 ఏప్రిల్ 2025 : పేజీలు 8

# విజనరీ నేత.. పుట్టా



పుట్టా సుధాకర్ యాదవ్..
నిగర్వి, నిస్వార్థ ప్రజాసేవకులు..
అభివృద్ధికాంక్షకుడు.. ఆప్యాయంగా పలకరించి
అక్కున చేర్చుకునే వ్యక్తిత్వం..
మైదుకూరు ప్రజల పట్ల తనకున్న అంకితభావాన్ని
చాటుకుంటూ నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా
అడుగులు వేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్
యాదవ్‌పై ప్రశంసలు కురుస్తున్నాయి.

నేను ఎమ్మెల్యే అయ్యింది... ప్రజల కోసం!
మీకు... దోచిపెట్టడానికి కాదు!!
ప్రజలకు మంచి చేయాలని... ఎమ్మెల్యే
అయ్యాను!.. అంటూ కొంత మంది నేతలకు,
అధికారులకు బహిరంగంగా హెచ్చరికలు చేసిన
దమ్మున్ననేత పుట్టా.

**ఖాజీపేట - మేజర్ న్యూస్**

మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేసేందుకు కంకణబద్దులై పని చేస్తున్నారు. (మిగతా 2లో..)



నియోజక వర్గ అభివృద్దే ఏకైక లక్ష్యం

నిర్ధిష్ట ప్రణాళిక.. సీఎం, మంత్రి నారా లోకేష్ అండతో అడుగులు

నిజాయితీ.. నిబద్ధతే ఆయన ఆయుధం

ఏడాది గడకముందే పాలనపై పట్టు, అవినీతిని సహించని ఎమ్మెల్యే పుట్టా

ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడాది గడవకముందే పాలనపై పట్టు సాధించారు. నియోజక వర్గాన్ని సమగ్రాభివృద్ధి చేయడమే తన విధిగా భావించిన ఎమ్మెల్యేకు నియోజక వర్గంలోని పార్టీ నాయకులు కూడా అండగా నిలవాల్సిన అవసరం ఉంది.

మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తమ్ముడు

## అహ్మద్ అరెస్ట్



ముంబైలో అరెస్ట్ చేసిన కడప పోలీసులు

కడపకు తరలింపు

**కడప బ్యూరో - మేజర్ న్యూస్ :** మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సోదరుడు అహ్మద్ భాషను కడప పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబైలో ఆయన ఉన్నట్లు సమాచారం తెలుసుకుని అక్కడకు వెళ్లిన పోలీసులు అహ్మద్ భాషను అదుపులోకి తీసుకున్నారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, ఆమె భర్త టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసినట్లు అహ్మద్ బాషాపై రెండు కేసులు నమోదైనట్టు సమాచారం. ఆ కేసులలోనే ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కడప పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ - వైసీపీ వర్గాల మధ్య ఆధిపత్యపోరు సాగింది. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తమ్ముడు అహ్మద్ బాషా అప్పటి టీడీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే మాధవిరెడ్డి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డిపై కొన్ని వివాదస్పద వ్యాఖ్యలు చేసినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. అహ్మద్ వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర సంచలనంగా మారాయి. అదేవిధంగా వినాయక నగర్ వద్ద భూ వివాదానికి సంబంధించి కూడా ఆయనపై ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో ఆయనపై రెండు కేసులు నమోదైనట్లు సమాచారం.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పాత కేసులను తిరగదోడుతోంది. సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని రెచ్చిపోయిన వైసీపీ నేతలు, సానుభూతి పరులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వందల మందిపై కేసులు నమోదయ్యాయి. పదుల సంఖ్యలో జైళ్ళలో ఉన్నారు. ఈ క్రమంలో మిగతా 2పేజీలో

వసతులు కల్పించి

## టిడ్కో ఇండ్లు అందిస్తాం

ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి

**కడప - మేజర్‌న్యూస్**

వసతులు కల్పించి టిడ్కో ఇండ్లు లబ్ధిదారులకు అందిస్తామని ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పేర్కొన్నారు. నగరంలోని లక్ష్మీ నగర్‌లో టిడ్కో ఇండ్లకు ఆదివారం రోడ్డు పనులను ఎమ్మెల్యే మాధవి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు ఉన్న టిడిపి పాలనలో ఇండ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మిగతా 2పేజీలో



నేడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు

## పల్లా రాక



మంత్రులతో కలసి మహానాడు వేదిక కోసం స్థల పరిశీలన

**కడప బ్యూరో - మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు ఈ ఏడాది కడపలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. మహానాడును మే 27, 28, 29 తేదీల్లో మూడురోజుల పాటు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఆ పార్టీ అధిష్టానం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా మహానాడు వేదికకు స్థల పరిశీలన కోసం సోమవారం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కడపకు రానున్నారు. ఆయనతో పాటు పార్టీ సీనియర్ నాయకులు మంత్రి పయ్యావుల కేశవ్, ఉమ్మడి జిల్లా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత, అన్నమయ్య జిల్లా ఇన్ఛార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ ఇతర ముఖ్య నేతలు కడపకు రాను న్నారు. మహానాడు నిర్వహణ కోసం రాజంపేట బైపాస్ రోడ్డులోని ఎన్జీవో ప్లాట్స్‌తో పాటు కడప విమానాశ్రయం సమీపంలోని టీడీపీ నేత లక్ష్మిరెడ్డి స్థలాన్ని పరిశీ లించవచ్చని తెలుస్తోంది. అనంతరం మహానాడు నిర్వహణపై జిల్లా నేతలతో కీలక సమావేశం నిర్వహించ నున్నారు. ఇప్పటికే ఈ స్థలా లను పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి(వాసు) పరిశీలించి ఆయా ప్రాంతాల అనుకూలతలు, ప్రతికూలతల గురించి అధిష్టానానికి నివేదించారు. దీంతో పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబునాయుడు సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా నేరు గా స్థలాలను పరిశీలించిన తరువాతే దీనిపై స్పష్టత వచ్చే మిగతా 2పేజీలో

# మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా తమ్ముడు అహ్మద్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీ నేత శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుకు దుమ్ముదులిపిన కడప పోలీసులు అహ్మ ద్‌పై నిఘా ఉంచారు. ఆయనపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి నట్లు తెలుస్తోంది. దీంతో ఆయన కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్నట్లు పోలీస్ వర్గాలు చెబుతున్నాయి. పక్కా సమాచారంతో ఆదివారం ముంబై విమానాశ్రయంలో ఎమ్మి గ్రేషన్ అధికారులు గుర్తించి ఆయనను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. కడ ప పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ప్రత్యేక బృందం ముంబై వెళ్ళి అహ్మద్ భాష ను అదుపులోకి తీసుకున్నారు. ఈయన అరెస్టుతో వైసీపీలో అలజడి మొదలైంది.

# నేడు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లెరాక

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం వుంది. అదేవిధంగా ఏర్పాట్లకు సంబంధించి కూడా జిల్లా నేతలతో ఆయన చర్చిస్తారు. ఆతరువాత అధిష్ఠానం ప్రత్యేక కమిటీలను నియమించి మహానాడు ఏర్పాట్లు ప్రారంభించనుంది.

## జగదానందకారక...జయ జానకి ప్రాణనాయక

### గ్రామోత్సవం కళ్యాణలతో పులకించిన భక్తులు



**వల్లూరు, మేజర్‌న్యూస్:** సీతా సమేత రాములవారి కళ్యాణంలో పాల్గొని భక్తులు పులకించిపోయారు శ్రీరామనవమి వేడుకలు ఆదివారం వల్లూరు మండ లంలో అత్యంత వైభవంగా నిర్వహించారు మాచిరెడ్డిపల్లె,కొప్పోలి, వల్లూరు, గణేష్ పురం బస్టాండు,,పైడి కాలువ తదితర గ్రామాల్లో సీతా సమేత శ్రీ రాముని కళ్యాణా న్ని జరిపి గ్రామోత్సవం నిర్వహించారు ఉదయం నుండే స్వామి అమ్మవార్లకు ప్రత్యే క అభిషేకాలు పూజలు భక్తులకు పానకం వడపప్పును పంచి పెట్టారు గ్రామో త్సవంలో వాడ వాడల స్వామివారికి ప్రజలు నీ రాజనాలుపలికారు కళ్యాణోత్స వాల్లో మాంగల్యం తంతు నేనా అంటూ అర్చకుల వేదమంత్రాలు అమ్మవారికి మాంగల్య ధారణ వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు మాచిరెడ్డిపల్లి గ్రామం లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు పుత్తా నరసిం హారెడ్డి ఆయన సతీమణి సరళ పాల్గొన్నారు వారి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణా న్ని వైభవంగా నిర్వహించారు, గణేష్ పురం బస్టాండ్ దగ్గరలో ఉదయం నుంచి సీతారాములకు కళ్యాణం పూజలు నిర్వహించారు, సాయంత్రం గ్రామస్తవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# వసతులు కల్పించి టిడ్కో ఇండ్లు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

24 32 ఇండ్లను ప్రజలకు పంపిణీ చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం ఇండ్లను నిర్మిస్తే, ఆ పార్టీ రంగులు వేసుకుని, ఆ పార్టీ నాయకులు మురిసిపోయారని చెప్పారు. ప్రజా సంక్షేమం విస్మరించి పాలన సాగించిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పా రని అన్నారు. వీలైనంత త్వరగా వసతులు కల్పించి ఇళ్లను ప్రజలకు అందిస్తామని వారు అన్నారు. ముందుగా అక్కడికి చేరుకున్న వారికి స్థానిక నాయకులు ఘనంగా సన్మానించి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నవనీశ్వర్ రెడ్డి, రమణారెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కల్యాణ ఊరేగింపు వేడుకలు

**కలసపాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శ్రీరాముని ఊరేగింపు ఘనంగా జరిగింది చెన్నారెడ్డి పల్లెలో సీతారాముల ఊరేగింపు కోలాట తప్పెట్లతో చెన్నారెడ్డి పల్లె పూరి వీధుల గుండా సీతారాముల ఊరేగింపు అంగరంగ వైభవంగా శ్రీరాముల ఊరేగింపు జరిగింది అదేవిధంగా మహానంది పల్లెలో సీతారాముల భజన కోలాట కార్యక్రమము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పురోహితులు రమణయ్య స్వామి శ్రీనివాసుల స్వామి పూజా కార్యక్రమంలో నిర్వహించారు.



# విజనరీ..పుట్టా!

(మొదటి పేజీ తరువాయి)

తాను ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంది. ఒక విజన్ ఉంది. ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా పుట్టా అడుగులేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడాది గడవకముందే పాలనపై పూర్తిస్థాయి పట్టు సాధించారు. సమస్యల పరిష్కా రమే అజెండాగా నిత్యం ప్రజలతో మమేకమై పని చేస్తున్నారు. ప్రజలకు అవ సరమైన తాగునీరు, రోడ్లు, విద్యా, వైద్యం వంటి అన్ని మౌళిక వసతులు కల్పి స్తూనే సాగునీటి రంగాన్ని బలోపేతం చేసే దిశగాచర్యలు తీసుకుంటున్నారు. నిత్యం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌తో చర్చిస్తూ నియోజక వర్గ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ఆయన పడుతున్న తపన అంతాఇంత కాదు. మైదుకూరు కు డ్రైనేజీ, సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ.120 కోట్ల నిధులు సీఎంతో మం జూరు చేయించుకోగలిగారు. ఇంటింటికి తాగునీరు అందించే కార్యక్రమం లో భాగంగా రూ. 99 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేయడం చూస్తుంటే సుధాకర్ యాదవ్ చిత్తశుద్ధి ఏపాటిదో చెప్పకనే అర్థమవుతుంది. అభివృద్ధి చేసి చూపించడమే నా ధ్యేయం.. నా ముందున్న లక్ష్యం అని ఆయన నిత్యం చెబుతూనే ఉంటారు.

విద్యామౌళిక వసతుల్లో భాగంగా బ్రహ్మంగారిమఠంకు నవో దయ స్కూల్ రావడం విశేషం. మైదుకూరు మున్సిపాలిటీ 23 వ వార్డు తెలుగుగంగ కాలనీలో కస్తూర్బా స్కూల్ ఆవరణంలో కస్తూర్బా జూనియర్ కాలేజ్ నూతన భవన నిర్మాణము కొరకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. నియోజక వర్గంలోని పలు పాఠశాలలకు శాశ్విత భవనాలు అందుబాటులో లేవని ప్రజలు ఫిర్యాదులు చేయడంతో ఆయన నేరుగా జిల్లా అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అవసరమైన సమస్యలను మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. వచ్చే విద్యాసంవ త్సరం ప్రారంభం నాటికి శాశ్విత పరిష్కరం కోసం సుధాకర్ యాదవ్ తీవ్రం గా శ్రమిస్తున్నారు. బ్రహ్మంగారి మఠం మండలం రేకులగుంట గ్రామ పంచా యితీ నందు భాగాధి పల్లె మరియు చీకటివారిపల్లె కు వెళ్లేందుకు వీలుగా రూ.1.20 కోట్లతో కొత్తగా సీసీ రోడ్డును మంజూరు చేయించారు. ప్రతి సంవత్సరం ఎండాకాలంలో మైదుకూరులో తాగటానికి నీళ్లు లేక ట్యాం కర్లతో సరఫరా చేయాల్సి వస్తోంది. అయితే గత ఎన్నికల ప్రచారంలో మంచి నీటి సమస్యను శాశ్విత పరిష్కారం చూపుతానని మహిళలకు సుధాకర్ యాదవ్ హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్ఆర్ 2 నుండి మైదుకూరు ఎర్ర చెరువుకు నీటిని విడుదల చేశారు. ఫలితంగా తాగునీటి సమస్యకు చెక్ పడింది. అదేవిధంగా అలగనూరు రిజర్వాయర్లు మూడు టీఎంసీల నీటిని నిల్వ ఉంచితే.. కేసీ రైతులు రెండుకార్లు పంట పండించుకో వచ్చు. అలగనూరు రిజర్వాయర్ 36 కోట్ల రూపాయలు కావాలని ఎమ్మెల్యే పుట్టా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. పుట్టా సుధాకర్ యాదవ్ పట్టుదలతో తెలుగుగంగ నీటితో యల్లంపల్లి చెరువు నిండి అలుగు పారింది. దాదాపుగా 18 ఏళ్ల తర్వాత శెట్టి వారిపల్లి చెరువు అలుగు పారడం చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకి ఒక వరప్రసాదంగా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. చింతకుంట చెరువు, మైదు కూరు చెఱువు, ఎర్రచెరువు, లింగాలదిన్నె చెరువు, శెట్టిపల్లె చెరువు ఇలా నియోజక వర్గంలోని అన్ని ప్రధాన చెరువులను నీటతో నింపడంతో రైతుల్లో ఆనందం కనిపిస్తోంది. ఇదంతా నియోజక వర్గంలోని రైతాంగం పట్ల



ఆయనకున్న నిబద్ధతకు నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో తోపుడు బండ్లు మున్సిపల్ గేటు రుసుం చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో తాను ఎమ్మెల్యే అయిన వెంటనే తోపుడు బండ్లకు రుసుం తీసి వేస్తామని మాటా ఇచ్చారు. ఆ మాటకు కట్టుబడి మున్సిపాలిటీ గేటు వేలం పాటలో తోపుడుబండ్లకు రుసుం మినహాయింపు తోనే వేలం పాట నిర్వహించారు. ఇలా ఎన్నికల సమయంలో పుట్టా ఇచ్చిన ప్రతిహామీని నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

**నేను ఎమ్మెల్యే అయ్యింది... ప్రజల కోసం!**
**మీకు... దోచిపెట్టడానికి కాదు!**

ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో... ఎమ్మెల్యే అయ్యాను. మీ వల్ల... నాకు చెడ్డ పేరు వస్తోంది. మీ అవినీతిని సహించను. మీ దందాలకు అండ గా నిలిచే ప్రసక్తే లేదని నియోజక వర్గంలోని కొంత మంది అధికారులకు, నేతలకు ఆయన తేల్చి చెప్పారు. ఈ హెచ్చరికతోనే నియోజక వర్గంలో ఆయ నపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. దమ్మున్న నేతగా ప్రజలు ప్రశంసిస్తు న్నారు. తన నియోజకవర్గంలో ప్రజలను పీడించి అవినీతికి పాల్పడితే... ఏసీబీకి పట్టిస్తానని.. అధికారులకు తేల్చి చెప్పారు. ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో పేదలకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తుంటే కొంత మంది డీలర్లు దోపిడీకి పాల్పడుతున్నారని..రేషన్ పంపిణీ పై అవినీతి ఆరోప ణలు తలెత్తితే... డీలర్‌షిప్‌ను తొలగిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**జాతీయ సమైఖ్యతాభావం..**

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మైదుకూరు మున్సిపాలిటీ రాయల్ సర్కిల్ నందు 101 అడుగుల ఎత్తు జాతీయ జెండాను ఆవిష్కరం చడంతో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జాతీయ సమైఖ్యతా భావాన్ని నియోజక వర్గ వ్యాప్తంగా విస్తరింప చేశారు. ఈ జెండా ఆవిష్కరణ మైదుకూరు చరిత్రలో ఒక మైల్‌స్టోన్‌గా నిలిచిపోనుంది. ఇలా ఎమ్మెల్యే పుట్టా తన దైన శైలిలో దూసుకుపోతున్నారు. నియోజక వర్గ అభివృద్ధిపై ఆయనకు ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉంది. విజన్ ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ అండతో ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా పుట్టా అడుగులేస్తున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడాది గడవకముందే పాలనపై పట్టు సాధించారు. నియోజక వర్గాన్ని సమగ్రాభివృద్ధి చేయడమే తన విధిగా భావించిన ఎమ్మెల్యేకు నియోజక వర్గంలోని పార్టీ నాయకులు కూడా అండగా నిలవాల్సిన అవసరం ఉంది.

# మహిళపై హత్యాయత్నం కేసులో 6 మంది అరెస్ట్

**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** మార్చి 31వ తేదీన ఖాజీపేట పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలో ఉన్న మహిళపై హత్యాయత్నం కేసులో 6 మందిని అరెస్టు చేసినట్లు ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మోహన్ తెలిపారు. వివరాల్లోకి వెళితే ఖాజీపేట లోని పిడబ్ల్యుడి బంగాళా దగ్గర నివాసముంటున్న కల్లూరి సౌభాగ్య అనే మహిళ పైన ఆమె డ్రైవర్ శివకృష్ణ ల పైన కడపకు చెందిన కొందరు వ్యక్తులు దాడి చేసి డ్రైవర్ను గాయపరిచారు. ఫిర్యాదు దారురాలు అయిన కల్లూరి సౌభాగ్య వ్యాపారంతో పాటు రియల్ ఎస్టేట్ మరియు పలు రకాల వ్యాపారాలు చేస్తుంది ఈ క్రమంలో కడపకు చెందిన ఓబుల్ రెడ్డి అనే వ్యక్తి కి దాదాపుగా 13 లక్షల మీద డబ్బులు అప్పుగా ఇచ్చింది. డబ్బులు తిరిగి చెల్లించాలని కొంతకాలంగా ఓబుల్ రెడ్డి పై వత్తిడి చేస్తుంది. అయినప్పటికీ ఓబుల్ రెడ్డి డబ్బులు తిరిగి ఇవ్వలేదు దీంతో సౌభాగ్య కడపలోని ఓబుల్ రెడ్డి ఇంటికి వెళ్లి తాళం వేసి వచ్చింది. దీనికి అవమానంగా భావించిన ఓబుల్ రెడ్డి సౌభాగ్య పై ప్రతీకారం తీర్చుకోవాలన్న ఉద్దేశంతో కడప నుంచి 13 మంది వ్యక్తులను సౌభాగ్య ఇంటికి పంపించాడు. రాత్రి 10 గంటల సమయంలో ఆమె ఇంటి పైకి నిందితులు దాడి చేశారు ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్క వారు వెంటనే స్పందించి అందులో ఇద్దరిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తర్వాత పోలీస్ విచారణలో ఇంకో నలుగురు నిందితులు కడప సమీపంలోని ఇర్కాన్ సర్కిల్ వద్ద సిఐ మోహన్ తన సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి హత్యాయత్నానికి ఉపయోగించబడిన రెండు కత్తులను, దాడికి ఉపయోగించిన మూడు మోటార్ సైకిల్ ను స్వాధీన పరుచుకున్నారు .దీనికి మూల కారణమైన



ఓబుల్ రెడ్డి అతని తమ్ముడు సూర్యచంద్రారెడ్డి లతోపాటుమరో ఐదు మంది పరారీలో ఉన్నట్లు సిఐ మోహన్ తెలిపారు. త్వరలో వారిని సైతం పట్టుకుంటామని ఆయన తెలిపారు. అరెస్ట్ కాబడిన వారిలో కడప బుక్కాయపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మహమ్మద్ గౌస్, కడప విద్యుత్ నగర్ కి చెందిన గోగుల వసంత్ ,కడప చిన్నచౌకు కి చెందిన కొండల బబ్లు, కడప బుక్కాయపల్లికి చెందిన చిల్లతోటి ఆకాష్ కుమార్, కడప తిలక్ నగర్ కి చెందిన చిన్నది నాని రమేష్ మరియు ఒక బాల నేరస్థుడు ఉన్నారు. నిందితుల అరెస్టులో హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం కానిస్టేబుల్ కిరణ్ ఓబులేసు అశోక్ శివకుమార్ లు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక వైఎమ్ఆర్ కాలనీలోని పట్టణ అధ్యక్షులు వంకధార నరేంద్ర కార్యాలయంలో ఆదివారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన పట్టణ అధ్యక్షులు నరేంద్ర అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్ర మాట్లాడుతూ, జన సంఘ్ నుండి 1980వ సంవత్సరంలో ఏప్రిల్ ఆరవ తేదీన శ్యామ్ ప్రకాష్ ముఖర్జీ, దీన్ దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ ఆధ్వర్యంలో బిజెపి అవతరించిందన్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో మొదలైన భారతీయ జనతా పార్టీ ప్రస్థానం ప్రస్తుతం వరుసగా మూడవసారి దేశంలో బీజేపీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా బిజెపి ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాళ్లు సివి జయలక్ష్మి, వి హెచ్ పి మల్లికార్జున రావు ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్ ముత్యాల శ్రీశ్రీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర ప్రసాద్, రవి ప్రకాష్, ఆర్ రెడ్డి ప్రసన్న, కుమారి, శివశక్తి పుల్లారెడ్డి, సుంకు గురు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి విక్రమ్, గో సంరక్షకులు శివ నాగిరెడ్డి, జాతీయ నాయకులు వై నరేష్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ రావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాములోరి కల్యాణంలో సతీష్ రెడ్డి



**వేంపల్లి మేజర్‌న్యూస్:** శ్రీ సీతారామచంద్రుల కల్యాణ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. వేంపల్లి టీచర్స్ కాలనీలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణంలో ఆయన పాల్గొన్నారు.శ్రీ సీతారామచంద్రస్వాముల కల్యాణం తిలకించారు.సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.ఆ సీతారాముల ఆశీస్సులు తెలుగు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆ సీతారాముల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో శ్రీ రామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం వద్ద వెలసి ఉన్న పురాతన రామాలయం లో శ్రీరామ నవమి వేడుకలు వైభవంగా జరిగాయి. అలాగే శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో క్రీ॥శే॥ తిప్పన శ్రీరాములు, ధర్మపత్ని తిప్పన రమాదేవి కుమారులు తిప్పన రాజేష్ నాయుడు తిప్పన రాకేష్ నాయుడు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు పానకం వడపప్పు మధ్యాహ్నం రుచికరమైన అన్నదాన కార్యక్రమం, రాత్రికి శ్రీ సీతారాముల వారి ఉత్సవ విగ్రహాలను మఠం పురవీధుల గుండా బాణాసంచా పేల్చుకుంటూ బాణాసంచా డప్పు వాయిదాలతో మేళతాళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ కమిటీ, పాతూరు గ్రామస్తులు తెలిపారు.

# గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక పై ఎస్పీని కలుస్తాం

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక పై సోమవారం జిల్లా ఎస్పీని కలుస్తామని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గోపవరం పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నికలో టిడిపి నాయకులు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నేతృత్వంలో జరిపిన హింసాకాండ పై సోమవారం జిల్లా ఎస్పీని కలుస్తామని, ఎన్నికల యొక్క కార్యాలయంలో టిడిపి నాయకులంతా ఉండడానికి కారణమైన పోలీసు అధికారులందరినీ సస్పెండ్ చేయాలని కోరతామని స్పష్టం చేశారు. ఒక చిన్న ఉపసర్పంచ్ కోసం ప్రజాస్వామ్యాన్ని ఇంతగా కూనీ చేయాలా అని ప్రశ్నించారు. ఇంత చేసిన వారు గెలిచారా లేక తాము ఓడేమా అన్నారు. వన్ టౌన్ సిఐ సమక్షంలో వెంకటేశ్వర్లు పై టీడీపీ కార్యకర్తలు దాడి చేస్తే దాడి కి గురైన వారైని స్టేషన్ కు తీసుకెళ్లారని, ప్రొద్దుటూరు డిఎస్పీ, ఎస్ఐ ల సమక్షంలోనే ఇది అంతా జరిగిందని వివరించారు. తామిచ్చిన ఏ కంప్లైంట్ ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ చేయలేదని, స్వయంగా 2 టౌన్, త్రీ టౌన్‌లో కలిసి మాట్లాడానని నిష్ప్రయోజనమని, దాడి చేసిన టిడిపి వారిపైన కాకుండా తమ వారే వందమందిపై మాపై కేసు పెట్టారని తెలిపారు. బాధితులే ముద్దాయిలు... దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయరా అన్నారు. పోలీసుల సమక్షంలోనే, పోలీసుల సహకారంతోనే తమపై దాడి జరుగుతోందన్నారు. వైసిపి నాయకులను,





కార్యకర్తలను అపహాస్యం చేయలేదని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారన్నారు. ఎస్పీ కూడా న్యాయం చేయకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ప్రొద్దుటూరులో ఉన్న పోలీస్ ఆఫీసర్లు ఎవరెవరైతే తప్పు చేసినారో వారందరినీ గుర్తుపెట్టుకుంటానని, తమకంటూ ఒకరోజు వస్తే దీనికి సహకారం అందించిన పోలీసులందరూ ముద్దాయిలవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ జేష్టాది శారద, ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, జయంతి, రాగుల శాంతి, గుర్రం లావణ్య, సుబ్బారెడ్డి, నాగేంద్ర రెడ్డి, గోపవరం సర్పంచ్ మోష, ఉప సర్పంచ్ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటి కళాశాలలో శ్రీరామ శోభాయాత్ర



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్ఐటి కళాశాల నందు శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందించి సాయింత్రం స్థానిక శ్రీసాయిరాజేశ్వరి కాలనీ నందు ఉత్సవ విగ్రహాలను బాజాభజంత్రీలతో, కోలాట బృందాల కోలాహలం మధ్య ఊరేగింపుగా దారిపొడువునా పానకం, వడపప్పు, మంచినీరు, మజ్జిగ వితరణ గావిస్తూ కాలనీలోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం నందు అల్పాహారం ఏర్పాటుచేసిన యీ కార్యక్రమంలో శ్రీ సాయి రాజేశ్వరి కాలనీ వాసులందరూ పాల్గొని ప్రజలందరూ సుఖశాంతులతో మెలగాలని అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ శ్రీరామ శోభాయాత్రను జయప్రదం చేశారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు





**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం రామాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మండలంలోని చల్లగిరిగెల కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం లో భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాయ కర్పూరం సమర్పించి దైవ ప్రసాదం స్వీకరించి దేవుని ఆశీస్సులు పొందడం జరిగింది. ప్రతి సంవత్సరం ఎద్దుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటారు.అక్కడ కమిటీ సభ్యులు అన్నదానం కార్యక్రమం మరియు దాతలు ఉచితంగా మజ్జిగ ఏర్పాటు చేశారు.అలాగే పోరుమామిళ్ల పట్టణం శ్రీరామ్ నగర్ లో శ్రీరామనవమి సందర్భంగా గురువు ఎల్లయ్య ఆధ్వర్యంలో డీజే లతో కోలాటాన్ని చిన్నారులు అద్భుతంగా చేయడం జరిగింది అందులో భాగంగా చిన్నారులు అద్భుతంగా చేసిన జడకోపు కోలాటాన్ని ప్రజలు ఆస్వాదించారు అనంతరం పలు వీధులలో స్వామివారిని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధాన ఆలయాల వద్ద పోలీస్ బందువస్తు నిర్వహించారు.

# ఎస్.ఐ.కి ఘనంగా సన్మానం

## టిడిపి నాయకులతో కలిసి లేబాక నాగేశ్వర్ రెడ్డి..



**వల్లూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వల్లూరు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్నను ఆదివారం టిడిపి మండల అధ్యక్షులు లేబాక నాగేశ్వర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఘన సన్మానం చేశారు, మండల టిడిపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను నెలకొల్పడమే కాకుండా మండల ప్రజలు ప్రశాంతంగా ఉండేటట్లు చూడాలని కోరారు, ప్రజాసేవలో పోలీస్ శాఖ ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని, వల్లూరు మండలంలో నేర నియంత్రణలో కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో బసిరెడ్డి రామకృష్ణారెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, తాడిగొట్ల రాఘవరెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, రామ మోహన్ రెడ్డి, ఆకుల శ్రీనివాసులు, ఆకుల వెంకటసుబ్బయ్య, సురేంద్ర నాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఓబులేష్ యాదవ్, రఘు తదితరులు ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.





# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా



**కడప, మేజర్‌న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కడప జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పోలీసు అధికారులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# భారత్ విశ్వ గురువుగా చేయటమే లక్ష్యం

## ఏపీ మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్స వం 1980 ఏప్రిల్ 6వ తేదీన జరిగిన సందర్భంగా పురస్కరిం చుకొని నేడు పులివెందులలోని పూలంగాళ్ళ సర్కిల్ సమీపంలోని కృష్ణ దేవరాయ విగ్రహం పక్కన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఇందులో భాగంగా ఏపీ మార్కెట్ డైరెక్టర్ శ్రీ వంగల్లా శశిభూషణ్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. భారతీయ జనతా పార్టీ దేశానికి మొదటి ప్రాధాన్యత పార్టీకి ద్వితీయ ప్రాధాన్యత వ్యక్తికి తృతీయ ప్రాధాన్యత అనే నినాదంతో ముందుకు వెళుతూ అంత్యోదయ సిద్ధాంత ఆధారంగా పనిచేస్తూ జాతీయ




భావం ప్రతి భారతీయునిలో పెంపొందిం చేటట్లు కృషి చేస్తున్న పార్టీ అని ఈ సందర్భం గా ఆయన తెలియజేశారు. పార్టీ కోసం తమ జీవితా లను త్యాగం చేసిన నాయకులందరినీ స్మరించుకుంటూ వారి యొక్క స్ఫూర్తిదాయక మైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళుతూ పార్టీని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక శాఖ కన్వీనర్ భాను ప్రకాష్, అసెంబ్లీ కన్వీనర్ తేరా మహేశ్వర్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షుడు వై .నవీన్ , భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్, ఓబీసీ నాయకులు విష్ణు ,నాగరాజు యాదవ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీరాములు లక్ష్మీనారాయణ, ద్వారక, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# వేంపల్లెలో సీతారాముల కళ్యాణం కడు రమణీయం



వేంపల్లె, మేజర్ న్యూస్: శ్రీరామనవమి పురస్కరించుకుని వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో శ్రీరామ నవిమి ఉత్సవాలు 2 రోజుల పాటు నిర్వహిస్తు న్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు.ఇందులో భాగంగా మొదటి రోజు ఆలయంలో వెలసిన 50 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ సీతారాముల వారికి ఆలయ అర్చకులు సువర్ణ కంకణ బిరుదాంకిత,అలంకార ప్రవీణ ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శాశ్వత ఉభయదారులు కీ.శే.బైరిశెట్టి గంగిశెట్టి మనవడు బోనగిరి మల్లికార్జున, కల్యాణి దంపతుల చేతుల మీదుగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వేద మంత్రోచ్చరణతో మేళతాళాల మధ్య కడు రమణీయం,అంగరంగ వైభవంగా నిర్వహించామని తెలిపారు.అంతక ముందు వేంపల్లె పట్టణ పురవీధుల్లో శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవం నిర్వహించామని తెలిపారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని తిలకించారు.భక్తులకు వడపప్పు,పానకం పంచారు. కార్యక్రమంలో బైరిశెట్టి వెంకటకృష్ణయ్య, బి జి ఎస్ గంగాధర్,సునీల్ మరియు ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,అవోపా,ఆర్యవైశ్య మహిళా మండలి,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# బిషప్ సగినాల పట్టాభిషేక మహోత్సవానికి చక చక పనులు

## బిషప్ సగినాల పట్టాభిషేక మహోత్సవానికి సర్వం సిద్ధం



కడప మేజర్ న్యూస్ ఈనెల 9వ తేదీన అంగరంగ వైభవంగా ఆరోవ బిషప్ సగినాల పాల్ ప్రకాష్, బిషప్ పట్టాభిషేక మహోత్సవానికి రంగం సర్వం సిద్ధం చేస్తున్నామని, మేత్రసన వికర్ జనరల్ తలారి బాలరాజు, కోశాధికారి సంబటూరు సురేష్ లు తెలిపారు. శుక్రవారం మరియాపురం ఫా, కంబ్లిష్ ప్రాంగణంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ బిషప్ అరుళయ్య వేదికపై జరుగుతున్న పనులను వారు సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప అన్నమయ్య చిత్తూరు తిరుపతి నాలుగు జిల్లాల మేత్రాసన కాపరిగా సగినాల పాల్ ప్రకాష్ బిషప్ పట్టాభిషేక మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ఢిల్లీ నుండి పోపుగారి దూత నున్షియో, లియోపోల్డ్ గేరిల్లి, హైదరాబాదు నుండి కార్డినల్ పూల అంతోని, బిషప్ సగిలి ప్రకాష్ తో పాటు దేశ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో బిషప్ లు, ఫాదర్లు, అమ్మగార్లు, క్రైస్తవ పెద్దలు జిల్లా నగర మండల స్థాయి అధికారులు రానున్నారని వారు తెలిపారు. బిషప్ వారి కుటుంబ సభ్యులకు, బిషప్స్, జిల్లా స్థాయి అధికారులకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. 9వ తేదీ ఉదయం 8:30 గంటలకు మరియాపురం పాత చర్చి నుండి పురవీధుల గుండా బిల్డప్ మీదుగా అరుళయ్య వేదిక వద్దకు క్రైస్తవ భక్తి గీతాలతో, కేరళ వాయిద్య కళాకారుల నడుమా ఊరేగింపుగా చేరుకోనున్నారని తెలిపారు. బిషప్ పట్టాభిషేక మహోత్సవంలో అందరూ భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో బిషప్ పట్టాభిషేక స్టీరింగ్ కమిటీ కమిటీ సభ్యులు, ఫాదర్ విజయరావు, ఫాదర్ చైతన్య, చర్చి పెద్దలు ఎండి ఆల్ఫోన్స్, హాలో రాజు జోజప్ప జైపాల్ యాగప్ప, సగిలి గుర్రప్ప, విక్టర్, జ్యోతి జార్జి మడగలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామచంద్రుని సేవలో మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాల లోని రామాలయం చేరుకున్న ప్రొద్దుటూరు మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి గారు,28 వ వార్డు కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి,10 వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మి దేవి సీతా దేవి సమేత రామ లక్ష్మణులను దర్శించుకుని అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, మరియు మాడెం సందీప్, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ శ్రీరామనవమి సంధర్బంగా నగిరిగుట్ట లోని రామాలయంలో శ్రీశ్రీశ్రీ కోదండరామ స్వామి కళ్యాణమతంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిరుపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఆ శ్రీరాముడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో పాడిపంటలు సిరిసింపదలతో ఉండాలని దేవుని కోరుకున్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం



కమలాపురం మేజర్ న్యూస్ మండల పరిధిలోని పలు గ్రామాలలోని రామాలయాలలో ఘనంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు ఆదివారం శ్రీరామరామ నవమి సందర్భంగా నగర పంచాయతీ పరిధిలోని పెంచలయ్య స్కూల్ వద్ద నిర్మించిన రామాలయం సమీపంలో ఎంపీడీవో కాలనీలోని రామాలయం నందు కొండాయపల్లి గ్రామంలో నూతనంగా వెలసిన రామాలయం నందు చదిపిరాల గ్రామంలో వెలసిన సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఆలయం మరియు పలు గ్రామాలలో శ్రీరామనవమి పురస్కరించుకొని భక్తులు ఆలయాలలో పలు పూజ కార్యక్రమాలు నిర్వహించారు పానకం వడపప్పు సమర్పించి భక్తులకు పంచిపెట్టారు పెంచలయ్య స్కూలు వద్ద వెలసిన రామాలయంలో ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న రామాల యం వద్ద సీతారాముల కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ కళ్యాణంం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు కళ్యాణ అనంతరం స్వామివారి ముత్యాల తలంబ్రాలను తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం సీతారాముల గ్రామోత్సవాన్ని భక్త జన సందోహం మధ్య డప్పు వాయిద్యాలతో బాణ సంచారం పేలుస్తూ వైభవంగా నిర్వహించారు.

# వేంపల్లిలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం






వేంపల్లె, మేజర్ న్యూస్: కడప జిల్లాలోని అతి పెద్ద మేజర్ పంచాయతీ అయిన వేంపల్లి పంచాయతీలో పారిశుధ్య సమస్యలు ఉత్పన్నమైనందున డిపిఓ, డిఎల్పిఓ, వేంపల్లి మండల సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు మరియు జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణ, పంచాయతీ సిబ్బంది చొరవతో వేంపల్లిలో మురికి కాలువలను మరియు చెత్తకుప్పలను ఎత్తివేయడం జరిగింది. పంచాయతీ ఆఫీస్ నందు డి ఎల్ పి ఓ రమాదేవి సమావేశం ఏర్పాటు చేసి పారిశుద్ధ కార్మికులకు, పంచాయతీ సిబ్బందికి త్వరలోనే జీతాలు అందజేస్తామని వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడమైనది. ముఖ్యంగా గండి రోడ్డు, మెయిన్ బజార్, కడప రోడ్డు, గాంధీ రోడ్డు, పులివెందుల రోడ్డు, బిడాలమిట్ట, కాలేజీ రోడ్డు అన్ని చోట్ల అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని తొలగిస్తూ వస్తున్న పంచాయతీ సిబ్బంది. పంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వకపోయినా వారు వేంపల్లి ప్రజల ఆరోగ్యం కోసం ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం అనే తేడా లేకుండా పనిచేయడం హర్శించదగ్గ విషయం అని వేంపల్లి పట్టణ ప్రజలు అంటున్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పుర ప్రముఖులు

## కమనీయంగా సీతారాముల కళ్యాణం



పులివెందుల మేజర్ న్యూస్ శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పులివెందుల పట్టణంలోని పలు రామాలయ దేవాలయాలను మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి పుర ప్రముఖులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమాల్లో భాగంగా పులివెందుల పట్టణం లోని శ్రీనివాస థియేటర్ సమీపంలో మెకానిక్ శేఖర్ ఆధ్వర్యం నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొని భక్తులకు పానకం వడపప్పు అందించారు. తదుపరి నగరిగుట్ట లోని కోదండరామస్వామి ఆలయ నిర్వాహకులు మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజల్లో పాల్గొని, అనంతరం గర్ల్స్ హైస్కూల్ సమీపం లో ఉన్న రెండు దేవాలయాల లో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కోడి రమణ , పట్టణ ఉపాధ్యక్షులు పార్నపల్లి కిషోర్, కోఆప్షన్ చంద్రమౌళి, నాయకులు అరిశెట్టి రవి, బాటరీ ప్రసాద్, చెన్నారెడ్డి, ఆంధ్రప్రభ విలేఖరి చంద్ర తదితరులు పాల్గొన్నారు



## షిరిడి సాయి దేవస్థానం చైర్మన్ శ్రీరామ్ జన్మదిన వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపాన ఉన్న షిరిడి సాయిబాబా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య జన్మదిన వేడుకలు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా శ్రీరామ్ జన్మదిన పురస్కరించు కొని పులివెందుల వైకాపా నాయకులు తన మిత్రులు హాల్ గంగాధర్ రెడ్డి, ఐటిఐ ఆంజనే యులు, రమేష్, సోముడు, రాజు, చంద్రమౌళి రామాంజనేయులు ఇతర మిత్రుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ మిత్రులకు ఒకరికొకరు తినిపించుకుంటూ శ్రీరామ్ ఇలాంటి జన్మదిన వేడుకలు షిరిడి సాయి అనుగ్రహంతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మిత్రబృందం పాల్గొన్నారు

# ఘనంగా వాడవాడలా సీతారాముల కళ్యాణం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ శ్రీరామనవమి పండగ సందర్భంగా యర్రగుంట్ల పట్టణంలోని వేంపల్లి రోడ్డులో వెలిసిన సీతారాముల ఆలయంలో మహోత్సవం సీతారాముల అత్యంత కళ్యాణ వైభవంగా నిరూపించారు ఈ కళ్యాణ మహోత్సవం వచ్చిన భక్తులందరికీ సూర్య ట్రాన్స్పోర్ట్ అధినేత సానేపల్లె వెంకట ప్రసాద్ రెడ్డి సుమారు 2000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు పాల్గొని సీతారాములవారిని దర్శించుకున్నారు సాయంత్రం సీతారాముల వారి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వైభవంగా సాగింది అలాగే మండల పరిధిలోని పలు గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు విశాలమైన మండపాలను ఏర్పాటు చేసుకొని సీతారాముల కళ్యాణం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు మండలలోని చిలమకూరు గ్రామంలో గ్రామస్తులంతా కలిసి సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం 4000 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు వ్యాప్తంగా శ్రీరామ నవమి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛన సంఘటనలు జరగకుండా యర్రగుంట్ల పట్టణ సీఐ నరేష్‌కుమార్ బందోబస్తు నిర్వహించారు.

## సీఐని కలిసిన టీడీపీ మైనారిటీ నాయకులు



చెన్నూరు మేజర్ న్యూస్ : చెన్నూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎం.కృష్ణారెడ్డిని టీడీపీ మైనారిటీ నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా టీడీపీ మైనారిటీ నాయకులు సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం తెలిపారు. సీఐని కలిసిన వారిలో మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్ హుస్సేన్, మంజూరు అహ్మద్, డాక్టర్ రహమతుల్లా, సుభాని, టీడీపీ రైతు నాయకులు గుమళ్ళ మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి పండుగ వేడుకలు

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె కొత్తపల్లె రాగి మానుపల్లె కనం పల్లె తుమ్మలపల్లి గ్రామాలలో శ్రీరామనవమి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆదివారం నవమి సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయాల్లో రామాలయాల్లో నవమి వేడుకలను కన్నుల పండగ లా నిర్వహించారు. అంబకపల్లి రోడ్డు లోని రజక కాలనీ సమీపంలో రామాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలను ఆలయ అర్చకులు నిర్వహించారు స్వామివారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు భక్తులకు అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పన్నుల పండుగ నిర్వహించారు సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. తదుపరి భక్తులకు అన్నదానం పట్టణంలోని రజక కాలనీలో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులకు బివిఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం ఆయనను రజక కాలనీలో ఆలయ నిర్వాహకులు శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో రజక కాలనీ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మరణించిన వైసిపి కార్యకర్త

### నివాళులర్పించిన ఎమ్మెల్సీ, మాజీ ప్రభుత్వ సలహాదారులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల నుండి గుంటూరుకు నాలుగు టైర్ల ఆటోలో జల్లి వెంకటస్వామి ఎండుమిర్చిని తీసుకొని వెళుతుండగా మార్గమధ్యంలో ప్రమాదం జరిగి చనిపోవడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పోరుమామిళ్ల గిరి నగర్ కు చెందిన జల్లి వెంకటస్వామి ( 50 సం"లు) ఆటోలో ఎండుమిర్చిని తీసుకొని గుంటూరుకు వెళుతుండగా అర్ధవీడు వద్ద ప్రమాదం జరిగి గాయాలవ్వగా గుంటూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మరియు ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి ఆదివారం జల్లి వెంకట స్వామి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇతనికి ముగ్గురు కుమారులు. కుటుంబం పెద్ద చనిపోవడంతో భార్య, అతని కుమారులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు, రాళ్లపల్లి నరసింహులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వేంపల్లె, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ అవిర్భావ దినోత్స వాన్ని స్థానిక బీజేపీ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర బీజేపీ జెండాను ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని అన్నారు. అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని రెండు ఎంపీ లతో ప్రారంభమై బీజేపీ పార్టీ నేడు 15 రాష్ట్రల్లో అధికారంలో ఉన్నామంటే కొట్లాది మంది కార్యకర్తల నిబద్ధత, జాతీయ భావం కారణంగా సాధ్యమైనది అని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక సభత్వం కలిగిన పార్టీగా అవతరించిందని చెప్పారు. దేశంలో ఎన్నో ఏళ్ల నుండి అపరి ష్కృతంగా వున్న ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్, రామమందిర నిర్మాణం, సిఏఏ వక్స్ 40 సవరణ లాంటి అనేక సమస్యలను సామరస్యంగా పరిష్కరించిన ఘనత మోడీ కి దక్కుతుందని చెప్పారు. దేశంలో 4 వేల కిలోమీటర్లు వున్న జాతీయ రహదారులను వాటి స్థాయి పెంచి 9 వేల కిలోమీటర్ల మేర నిర్మాణం చేయడం జరుగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ నేషనల్ కౌన్సిల్‌సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు రాలు పి.సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్య క్షులు దొంతు సుమన్‌కుమార్, మండల శాఖ అధ్యక్షులు మొయిల్ల ఈశ్వర్ రెడ్డి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, మునగల చంద్ర, కంతూరి వెంకటేష్, శ్రీనివాసులు, మునగల వెంకటరమణ, ప్రసాద్ రెడ్డి, ప్రసాద్, శివ, చరణ్ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని లింగాల మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే ఎగువపల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ సీతారాముల వారికి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆ గ్రామంలో ఒక పెద్ద పండుగ లాగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీ సీతారాములవారిని ఆ గ్రామంలో భజన భక్తాదుల తో ప్రతి ఒక్కరూ కార్యకర్ంచి సీతారాముల వారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు, పానకాలు, వడ పప్పు లాంటివి ప్రసాదం గా భావించి భక్తులకు సమర్పించారు. కార్యక్రమంలో భజన భక్తాలు, గ్రామ పెద్దలు, యువత పిల్లలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మైలవరం రిజర్వాయర్ టు పొద్దుటూరు మంచినీటి పైపులైన్ మరమ్మతు

జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు - ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డు ప్రక్కన మైలవరం రిజర్వాయర్ నుండి ప్రొద్దుటూరు మున్సిపాలిటీ ప్రజల కోసం బైపాస్ రోడ్డు పొడవున పైపులైనును గతంలో మెగా కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించారు. అయితే గత నాలుగు సంవత్సరముల నుండి దుత్తలూరునగర్ స్మశానములో పైపులైను లికేజి నీళ్లు వస్తున్నయనని దుత్తలూరు గ్రామంలోకి కూడా ఆ నీరు వస్తుందని దుత్తలూరు నగర్ ప్రజలు వాపోతున్నారు. పైపులైను పొద్దుటూరు వరకు వెళ్లడం, స్మశానము దగ్గర పైపులైను డ్యామేజీ అవ్వడం వాళ్ళ స్మశానం నిండా నీళ్లు నిలువరించి ఉన్నాయి అవే నీళ్లు మళ్ళి అదే పైపులోకి వెళ్లి పొద్దుటూరు మున్సిపాలిటీకి చేరుతున్నాయి. ఇదే విషయాన్ని మెగా కంపెనీకి సంబంధించిన వ్యక్తి ద్వారా సంబంధిత అధికారులకు చేరవేయడం జరిగినది. అయినా కూడా పొద్దుటూరు మున్సిపల్ పరిధిలోగల ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖ వారు స్పందించి పైపులైను మరమ్మతులు చేయవలసినదిగా దుత్తలూరు నగర్ ప్రజలు మొర పెట్టుకోగా స్పందించి అధికారులు రిపేరు చేయడం జరిగినది.



## ఊడవగండ్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం

తొండూరు మేజర్ న్యూస్ తొండూరు మండలం ఊడవగండ్ల గ్రామంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కారకార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా పాల్గొన్న బండి మధుసూదన్ రెడ్డి రేయిన్బో విష్టాస్ రాక్ గార్డెన్, అధ్యక్షులు కడప జిల్లా వైయస్ఆర్‌సీపీ ఉపాధ్యక్షులు డివి శశికాంత్ రెడ్డి, గ్రామ పెద్ద అన్నారెడ్డి సుధాకర్ రెడ్డి శశి కాంత్ రెడ్డి అభిమానులు పాల్గొని స్వామివారి కళ్యాణం వీక్షించి తీర్థ ప్రసాదాలు అందుకొని స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## నిడివెళ్ల గ్రామంలో కమనీయంగా సీతారాముల కళ్యాణం

సింహాద్రిపురం మేజర్ న్యూస్ పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం నిడివెల్ల గ్రామం ఆంజనేయ స్వామి కళ్యాణ మండపం వద్ద సీతారాముల కళ్యాణం కమనీయంగా వేద పండితులు అనిల్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉభయదారులచే ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులు ఆలయ ప్రాంగణంలో శ్రీరామ నామస్మరణతో మేల వాయిద్యాల మధ్య ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉబయదారులు కమల, నాడారెడ్డి ఉరఫ్ చిన్న, సుజాత, నాదారెడ్డి శాంతి దంపతులు ఆలయ ధర్మకర్త లక్ష్మీనార యనరెడ్డి, రాధమ్మ దంపతులు పాల్గొని తీర్థప్రసాదాలతో స్వామి వారి ఆశీస్సులు పొంది అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురజాల సింహాద్రిపురం రామాలయలలో కూడా సీతారామకళ్యాణం జరిగింది. ఆలాగే పలు గ్రామాల లోని ఆలయాల్లో కూడా పానుక పందేరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరాముని ఆశీస్సులు పొందిన కాంగ్రెస్ పార్టీ ధ్రువ కుమార్ రెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలలో శ్రీరామ నవమి సంధర్భంగా శ్రీ సంజీవరాయ దేవ స్ధానంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయులను దర్శించుకొన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డి, పులివెందుల మండలాద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి, సినియర్ నాయకులు పసుపులేటి బద్రీనాథ్,మరియు మిత్రులు కె.శ్రీనివాస్ రెడ్డి వారి బృందం పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ ప్రజలందరు సుఖ శాంతులతో ఉండలని,పులివెందుల నియోజకవర్గం సిరి సంపదలతో, పాడి పంటలతో ఉండాలనీ ఆ దేవుణ్ణి కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సనాతన ధర్మానికి వేదిక వాడ వాడల శ్రీరామనవమి

## కమనీయంగా సాగిన సీత అశ్వర్థరామకళ్యాణం



రాజుపాళెం,మేజర్ న్యూస్: వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి మామిడి తోరణాలు ప్రత్యేకం గా అలంకరించిన శ్రీరామ ఆలయాలు సీత సమేత శ్రీరాముని దర్శనంతో పులకించిన భక్తజనం లోక కళ్యాణార్థం జరిగిన రాముల వారి కళ్యాణంతో పులకించిపోయారు ఆదివారం శ్రీరామ నవమి పండగను పురస్కరించుకొని ఆర్కటవేముల గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం వేదికగా సీతా సమేత అశ్వర్థ కోదండ రాముని కళ్యాణం నిర్వహించారు వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణం కమనీయంగా సాగింది ఈ కళ్యాణోత్సవంలో పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం సీతా సమేత రామ లక్షణ ఆంజనేయస్వామివారి గ్రామోత్సవం కోలాటాల నడుమ గ్రామ పురవీధుల్లో సాగింది టంగుటూరు గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కళ్యాణం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారుత్రేతా యుగం నాటిచరిత్ర కలిగినవెల్లాల పుణ్యక్షేత్రంలో శ్రీరామనవమి పండగ సందర్భంగా శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామికి ప్రత్యేక పూజలు జరిగాయిస్వామివారికి నిర్వహించిన పూజ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు దర్శించుకున్నారు

## అంత్యక్రియల్లో పాల్గొన్న బిషప్

కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలసపాడులో క్రిస్టియన్ లైన్‌లో ఉన్న విశ్రాంత ఉపాధ్యాయురాలు కటారి లలితాభాయ్ (84) గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండి నిన్న మధ్యాహ్నం మృతిచెందారు. వీరి అంత్యక్రియలు ఎస్పీజీ పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు చర్చిలోని సమాధుల తోటలో నిర్వహించారు. వీరు గత కొన్ని సంవత్సరాల పాటు కలసపాడు పరిసర గ్రామాల్లో ఉపాధ్యాయురాలిగా చర్చికి సేవలందించారు. వీరికి 2 కుమారులు, 4 కుమార్తెలు ఉన్నారు. వీరి భూస్థాపన కార్యక్రమంలో కడప సిఎస్ఐ బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ పి. ఐజాక్ వరప్రసాద్, రెవ మద్దెల



ఆనంద్, రెవ బండి శామ్యూల్, రెవ కామనూరి సంతోష్ ప్రసన్నరావు, రెవ జె.సి.ప్రభాకర్ రావు, రెవ ఆశిష్ గాబ్రియేల్, చర్చి కమిటీ సభ్యులు, సంఘస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీ పరిధి రెడ్డి నగర్ లో ఉన్న రామాలయం నందు ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, సతీమణి తులసమ్మ, కుమారుడు గోపీనాథ్ రెడ్డి లు పాల్గొన్నారు. సీతారాముల కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. సీతారాముల చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించి నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ ఉచిత రవి ప్రకాష్ రెడ్డి ఆలయ చైర్మన్ చపాతి నారాయణరెడ్డి వైసిపి నాయకులు రామసుబ్బారెడ్డి రాజారెడ్డి ఓబుల్ రెడ్డి చిత్తగిరి



ప్రణీత్ రెడ్డి జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నారాయణరెడ్డి రమణారెడ్డి పార్టీ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో మేడా పుల్లయ్య అనే వృద్ధుడు చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి రెండు రోజులు గడిచిన బందువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అహమద్ హుస్సేన్,ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం ఆర్యవైశ్య స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర, నరేంద్ర కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు రమేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయంగా సీతారామ కళ్యాణం





పులివెందుల మేజర్ పులివెందుల పట్టణ పరిధిలోని నగరిగుట్ట ప్రాంతంలో కులువై ఉన్న కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం కమనీయంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీరామ పండుగను పురస్కరించుకుని ఆలయంలో మూల విరాట్ శ్రీరామునికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకారంలో రాములవారు దర్శనాన్ని కలిగించారు అనంతరం ఆలయ నిర్వహకులు చంద్రమోహన్ రెడ్డి చెన్నారెడ్డిల ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణాన్ని ఉభయ దారులు రామచంద్రా రెడ్డి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాంప్రదాయపద్ధంగా సీతారాముల కళ్యాణ మహొత్స వము కన్నుల కనువిందుగా నిర్వహించారు. కార్యక్రమంలో స్వామి వారి కల్యాణ మహొత్సవాన్ని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించి స్వామి వారి ఆశీస్సులు అందుకోవడం జరిగింది అనంతరం సాయంకాల సమయాన డీజే మేల వాయిద్యాల భాను సంచారాల మధ్య సీత రాములవారు గ్రామోత్సవ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## భూమి పూజకు మంత్రిని ఆహ్వానించిన కమిటీ సభ్యులు

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని టేకూరుపేట రోడ్డు బండి నరవలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన శ్రీ నందీశ్వర స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమం ఈనెల 13వ తేదీన కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్యులు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ని నెల్లూరు లోని తన క్యాంప్ ఆఫీసులో కలిసి భూమి పూజకు హాజరుకావాలని ఆహ్వాన పత్రిక ను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ సభ్యులు బీరం రామలక్ష్మి రెడ్డి, అధ్యక్షులు పంగ గురివిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ఫణిరావు స్వామి, కమిటీ సభ్యులు రామసుబ్బారెడ్డి, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: టిడిపి నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా కోనేటికాల్వ వీధిలోని సీతారా ముల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు సమర్పించే కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొన్నారు. శ్రీరాముల పేటలోని స్థానిక నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి ఇంటి దగ్గర నుంచి ముత్యాల తలంబ్రాలు తీసుకొని కోనేటి కాల్వ వీధిలోని శ్రీ సీతా రాముల దేవాలయం దగ్గరికి నడుచుకుంటూ వెళ్ళి సీతారాముల వారికి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ ఘంటసాల సావిత్రమ్మ, తెదేపా మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, ఘంటసాల శ్రీనివాసులు, ఘంటసాల అనిల్, తెదేపా నాయకులు సుధాకర్ రెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, మునీర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, జంబాపురం రామాంజనేయులు రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, గంజికుంట ఆంజనేయులు, చిలకల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# శ్రీ ఉమా యాగంటేశ్వర చలివేంద్రం ప్రారంభం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం రోడ్డులో గత నాలుగున్నర దశాబ్దాల నుండి యాగంటి( మేస్త్రి) బాబయ్య ఆధ్వర్యంలో నిర్వహించబడే శ్రీ ఉమా యాగంటేశ్వర చలివేంద్రాన్ని శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం త్రీటౌన్ ఎస్ఐ వెంకటరెడ్డి, మాజీ టీటీడీ బోర్డు మెంబర్ చిప్పగిరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబయ్య యాగంటి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాదిమంది భక్తులకు నాలుగున్నర దశాబ్దాల నుండి అన్నప్రసాద సేవను నిర్వహించడమే కాకుండా ప్రతి ఏటా స్వామివారి కరుణతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేసవికాలంలో వేలాది మంది బాటసారుల దాహార్తిని తీర్చే పుణ్యకార్యాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్ తరాలు ఇటువంటి పుణ్య కార్యక్రమాలు నిర్వహించే బాబయ్యను ఆదర్శంగా తీసుకుని మరిన్ని సేవా కార్యక్రమాలను సమాజానికి అందించాలని ఇటువంటి పుణ్య కార్యములో పాల్గొనే అవకాశం శ్రీరామ నవమి పర్వదినం రోజు మాకు కలగడం చాలా సంతోషాన్ని కలిగించిందని బాబయ్య వారి కుమారుడు శివ కుటుంబ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రోటేరియన్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మన ప్రజా సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్ ఖాన్ కమలాపురం డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి పువ్వాడి సురేష్ బుక్క సముద్రం శివారెడ్డి రామకృష్ణ జ్యువెలర్స్ అధినేత పాలగిరి రామకృష్ణారెడ్డి డిసి కృష్ణారెడ్డి బాబయ్య మిత్రుడు చంద్రశేఖర్ రెడ్డి సోమల వెంకట నారపరెడ్డి మాచిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఉత్త మా రెడ్డి నాగెళ్ళ విజయ్ సుబ్బారెడ్డి కందుకూరు సూర్యనారాయణ రెడ్డి మైత్రి మెస్ శ్రీకాంత్ సుబ్బారెడ్డి దస్తగిరి బాలాజీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడి దాతృత్వం



కాశినాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలం నర్సాపురం జెడ్ .పి . హెచ్ .ఎస్ హై స్కూల్ నందు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న మద్దు రమణయ్య. సారు తన పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మాయలూరి చిన్న సంజీవ రాయుడు వాళ్ళ అమ్మ పక్షవాతం సోకి అనారోగ్యం సోకి మంచానికి పరిమిత కావడం గమనించి తన వంతు సహాయంగా ఈ వేసవికాలంలో ఆమెకు అవసర నిమిత్తం 3,500 రూపాయలు విలువ చేసే టేబుల్ స్టాండ్ ఫ్యాన్‌ను తన దగ్గర చదువు కుంటున్న చిన్న సంజీవ రాయుడు వాళ్ల కుటుంబానికి అందించడం జరిగింది.. మానవ సేవయే మాధవ సేవగా భావించే మద్దు రమణయ్య సారు దాతృత్వానికి చిన్న సంజీవ రాయుడు వాళ్ల కుటుంబం రమ ణయ్య గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియ చెప్పడం జరిగింది. సహాయ ,సహకారాలు చేయడంలో మద్దు రమణయ్య అందవేసిన చెయ్యిగా తోటి ఉపాధ్యాయులు చెప్ప డం ఆనందనీయం. కార్యక్రమంలో మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తం.... అంటు రోగాలకు నిలయం

### జాడే లేని హరిత రాయబారులు ... పత్తా లేని పంచాయతీ అధికారులు

### నామమాత్రం...తూతూ మంత్రంగా సర్పంచ్



పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ మండలంలోని వెల్లటూరు దాదాపు 4 వేల పైచిలుకు జనాభా కలిగిన గ్రామం.. ఈ మధ్య కాలంలో మండలం మొత్తం పైన బాగా అభివృద్ధి చెందిన ప్రాంతం.. ఎటువంటి అవసరాలకైనా పట్టణానికి వెళ్లి తెచ్చుకునే అవసరం లేకుండానే వెల్లటూరులో అటువంటి సౌకర్యం ఉంది .. కానీ పారిశుద్ధ్య విషయంలో వెనుకబడిందనే చెప్పాలి. ప్రధాన రహదారి లోని దుకాణదారులు ఊడ్చిన చెత్తను ఎక్కడ వేస్తున్నారో, ఎక్కడ వేయాలో తెలియని పరిస్థితి. హరిత రాయబారుల జాడే ఉండదు... ప్రధాన రహదారిపై చెత్త కుప్పలు కుప్పలుగా పడి ఉండటం గమనార్హం. హరిత రాయబారులు మూడు రోజులకో వారానికో వచ్చి ఒకటి రెండు దుకాణాలలో చెత్తను సేకరించి ఫోటో దిగి అధికారులకు పంపిస్తుం డటం గమనార్హం. ఎందుకు రాలేదు అని వారిని ప్రశ్నిస్తే మాకు జీతా లు పడటం లేదనే సమాధానం వస్తుంది. కనీసం చెత్త వేయటానికి సిమెంట్ రింగులను ఏర్పాటు చేయటానికి ఓ దాత ముందుకు వస్తు న్నా మరి అధికారులు ఎందుకో స్పందించడం లేదు... ఇక గ్రామంలో నీటి సరఫరా విషయానికి వస్తే స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఓ రెండు నీటి ట్యాంకులను ఏర్పాటు చేసి సంవత్సరాలు కావస్తుంది. కానీ, నిర్మించిన నీటి ట్యాంకులు లీకేజీ అవుతున్నాయని , అందుకే వాటిలో నీటిని నింపటం లేదని లీకేజీలను సరిదిద్ది నీటి సరఫరా చేస్తామని గతంలో ఓ ఆర్డబ్ల్యూఎస్ అధికారి సమాధానం ఇవ్వ టం జరిగింది. కానీ అది జరగలేదు. లక్షలు ఖర్చుపెట్టి నిర్మించిన ఆ నీటి ట్యాంకులు వృధాగా పడి ఉండటం,, ప్రజాధనం ఎలా దుర్వినియోగం అవుతుందో అధికారులకే తెలియాలి ముఖ్యంగా హరిజన వాడకు చెందిన ప్రజలు నీటితో ఇబ్బందులు పడుతూ ఉండటం విశేషం.. ప్రస్తుతం గ్రామానికి చాలా దూరంలో ఉన్న తువ్వ ప్రాంతం నుంచి నీరు వస్తున్నా గ్రామంలోని హరిజనవాడ ప్రాంతానికి వారానికి ఒకటి రెండు రోజులు మాత్రమే నీటి సరఫరా జరుగుతుంది. దీనితో వారి పరిస్థితి దయనీయంగా ఉంది.. ఇప్పటికైనా అధికారులు స్పం దించి ఆయా అవసరాలను తీరిస్తే బాగుంటుందని ప్రజలు కోరుతున్నారు.

# క్రీడాకారులకు కలగా మారిన క్రికెట్ స్టేడియం

### క్రికెట్ స్టేడియం లో సామాగ్రిని మాయం చేస్తున్న అధికారులు
### అడ్డుకున్న టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి






**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల క్రికెట్ క్రీడాకారులకు వైయస్సార్ క్రికెట్ స్టేడియం ఒక కలగా మారింది . గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దాదాపు 30 కోట్ల రూపాయల వ్యయంతో పట్టణంలోని హెలిపాడ్ సమీపంలో వైయస్సార్ క్రికెట్ స్టేడియానికి శంకుస్థాపన చేసి నిధులు మంజూరు చేశారు. అప్పట్లో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన స్టేడియం నిర్మాణ పనులు మందకొడిగా సాగాయి. దాదాపు 70 శాతం పూర్తి అయిన క్రికెట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అయితే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధికారులు పులివెందుల క్రికెట్ స్టేడియం పై నిర్లక్ష్యం వహించారు. స్టేడియంలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందిని తొలగించడంతోపాటు ఉన్న సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందుల గురి చేశారని సిబ్బంది తెలిపారు. ఇదిలా ఉంటే క్రికెట్ అసోసియేషన్ అధికారులు స్టేడియం లోని స్ప్రింక్లర్లు, దాదాపు నాలుగు టన్నుల ఇనుప కడ్డీలు, మరొక చోటికి తరలించినట్లు సమాచారం. అలాగే ఆదివారం కూడా భవనానికి ఉన్న, కిటికీలు, తలుపులు, సిమెంట్ మూటలు తిరుపతికి తరలించేందుకు ఐచర్ వాహనంలో లోడ్ చేస్తుండగా స్థానికులు గుర్తించి అడ్డుపడ్డారు. ఈ విషయం తెలుసుకొని క్రికెట్ స్టేడియం చేరుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 శాతం పూర్తి అయిన స్టేడియంలోని సామాగ్రిని ఎలా తరలిస్తారు అని ప్రశ్నించారు. క్రికెట్ అసోసియేషన్ అధికారులతో చర్చించారు. అసోసియేషన్ అధికారులు స్టేడియంలో సామాగ్రిని సిబ్బంది దొంగలిస్తున్నారని, అందుకు సామాగ్రిని తిరుపతికి తరలిస్తున్నామని చెప్పడంతో వెంకటరామిరెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంట్లో ఎలుక దూరితే ఇంటిని తగలబెడతావా? అంటూ అధికారులపై మండిపడ్డారు. బీటెక్ రవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలిసి పులివెందులలో ఆగిన అభివృద్ధి పనులు ను ఆయన దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి కి సమాచారం అందించి అధికారులతో మాట్లాడి వేరొక ప్రాంతానికి తరలిస్తున్న సామాగ్రిని స్టేడియంలో ఉన్న గోడౌన్ లో భద్రపరిచారు. తమకు తెలియకుండా స్టేడియంలోని సామాగ్రిని తరలిస్తే ఊరుకునే ప్రసక్తి లేదని సిబ్బందిని హెచ్చరించారు.

## ఆలయానికి అపరిశుభ్రంగా నీటితొట్లు

రచయిత బొమ్మిశెట్టి రమేష్



**వల్లూరు, మేజర్‌న్యూస్:** అత్యంత ప్రసిద్ధిగాంచిన దక్షిణ కాశి పుష్ప గిరి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయం ఎదుట ఉన్న నీటి తొట్లునీటిని భక్తులు వారి ముఖ దేహ కాళ్ల శుభ్రతకు వినియోగించుకోవడటంలో ఆ కలుషితమైన నీరు తిరిగి ఆలయానికి చేరుకుంటుందని మైదుకూరుకు చెందిన రచయిత చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అన్నారు, ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కలుషితమైన నీటి వల్ల దేవాలయబాహ్యసౌందర్యానికి ఇబ్బందిగా మారుతుందన్నారు, ఆలయం ఎదుట ఉన్న నీటి తొట్లు (ట్యాంకుల)ను ఆలయానికి పక్కగా కొద్దిగా దూరంలో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దేవాదాయ శాఖ పురావస్తు శాఖను కోరినట్లు తెలిపారు, భక్తులురద్దీ ఉన్న సమయంలో ఆ అపరిశుభ్రత నీరు ఎక్కువ అవుతుందన్నారు, ఈ మాసం చివరి వారంలో పుష్పగిరి క్షేత్ర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగునున్నాయని రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ పురావస్తు శాఖ చొరవ తీసుకొని ఈ సమస్యను సత్వర పరిష్కారం చేయాలన్నారు..

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**వియన్‌పల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గంగినేని తులసినాయుడు ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ.ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలెం సురేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ 1980 ఏప్రిల్ ఆరవ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం జరిగిందని నాటి నుండి నేటి వరకు నేషన్ ఫస్ట్ పార్టీ సెకండ్ సెల్ఫ్ లాస్ట్ అనే నినాదంతో ముందుకు వెళుతూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆధారంగా పనిచేస్తూ పార్టీ రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నామంటే కోట్ల మంది కార్యకర్తలు నిబద్ధత జాతీయ భావం కారణంగానే అని చెప్పారు. ప్రపంచంలో అతి పెద్ద పార్టీ అయిన భరతీయ జనతా పార్టీ లో పనిచేస్తున్నం దుకు గర్వకారణంగా ఉందని, పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలందరిని స్మరణ చేసుకుంటూ కార్యకర్తలందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రామార్జునరెడ్డి, జిల్లా ఓబిసి అధ్యక్షులు ఎంవీర్ నాయుడు,నరేష్ నాయుడు, గవేశ్వర్ యాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్నపల్లి గ్రామంలో శ్రీ రామ నవమి సందర్భంగా కుందేళ్ళ పారువేట



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పార్నపల్లి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా టీడీపీ నాయకుడు ధనుజయ నాయుడు అధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగాయి, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కుందేళ్ళ పారువేట ఆనవాయితీగా కొనసాగించారు.సాయంకాలం శ్రీ సీతారాముల రథం పై ఊరేగింపుగా గ్రామంలో ప్రోత్సహించారు. ఈ వేడుకలలో కోలాట కార్యక్రమా,చెక్కభజన కార్యక్రమాలు రథం ముందు ఈ కార్యక్రమం కొనసాగి సాగింది, ఈ కార్యక్రమంలో పార్లపల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువత, మహిళలు,పిల్లలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో అంజన్న గ్రామోత్సవం



**చక్రాయపేట, మేజర్‌న్యూస్:** శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం గండి క్షేత్రంలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు భక్తులు వేకువజామునే లేచి ఆంజనేయ స్వామి దర్శించుకోవడానికి క్యూలైన్లో బారులు తీరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు . ఆలయ అర్చకులు కేసరి రాజా స్వామి లు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సాయంకాల సమయంలో హనుమంతుడి ఉత్సవ విగ్రహంతో గండి క్షేత్రం నుండి వీరన్నగట్టుపల్లె వరకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జైశ్రీరామ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కావలి కృష్ణ తేజ మాజీ చైర్మన్ వెంకటస్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చాపాడు, మేజర్‌న్యూస్ :** 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను చాపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. చాపాడు గ్రామంలో నుండి భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరూ ర్యాలిలో పాల్గొని చాపాడు మండలం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా భారతీయ జనతా పార్టీ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ గురించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచానూరు సుబ్బరాయుడు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పూజారి లక్ష్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి లోమాడ సుబ్బరామిరెడ్డి, ఉపాధ్యక్షులు మార్తల గురు మహేశ్వర్ రెడ్డి, నందివర్ధనాచారి, మూల వెంకటసుబ్బారెడ్డి, బత్తల రమణయ్య, మణికంఠ రెడ్డి మాజీ మండల్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మైదుకూరు మండల అధ్యక్షులు దేవేంధ్ర, రవి కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతా రాముల కల్యాణ వేడుకలు



**చాపాడు మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని సోమాపురం గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం శ్రీ సీతారా ముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. అదే కాకుండా మండల పరిధిలోని అనేక గ్రామాలలోని రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సీతారామస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం మహోత్సవంలో భక్తులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కాయ కర్పూరం సమర్పించి దైవ ప్రసాదం స్వీకరించారు. అనంతరం పలు వీధులలో స్వామివారి ఊరేగింపు కార్యక్రమం జరిగింధి.

## విద్యతో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చే లక్ష్యంతో శ్రీ నారాయణ స్కూల్ ప్రారంభోత్సవం

### నేడు పాఠశాల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పుత్తా



**కమలాపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొండాయపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ నారాయణ స్కూల్ ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, కమలాపురం టిడిపి యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డిలు వస్తున్నారని శ్రీ నారాయణ స్కూల్ కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా విలేకరులతో కరస్పాండెంట్ అనంతరెడ్డి మాట్లాడుతూ శ్రీ నారాయణ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా, నర్సరీ నుంచి 7వ తరగతి వరకు నేటి నుంచి 10 రోజులలోపు అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు 10% డిస్కౌంట్ ఉంటుందన్నారు, విద్యలో నాణ్యతకు ప్రాధాన్యతనిచ్చే లక్ష్యంతో శ్రీ నారాయణ స్కూల్ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు, మంచి వాతావరణంలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన అందించబడునని తెలియపరిచారు. విద్యార్థిని విద్యార్థులకు విద్య లక్ష్యంగా ఆటపాటలతో ఉత్సాహపరుస్తూ ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా శ్రీ నారాయణ స్కూల్ యాజమాన్యం పనిచేస్తుందని అన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ గొప్ప అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.